




# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

మంగళవారం 23 జూన్ 2026

4 పేజీలు





## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర బహుజన సేన అధ్యక్షులు శ్రీ చందు జన్మదిన వేడుకలు..



మదనపల్లె జూన్ 22,మనం న్యూస్: ఆంధ్ర రాష్ట్ర బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు జన్మదిన సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులకు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అన్నదాన ఇతను చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ ఉద్యమకారుడు సమస్య అంటే వేగంగా పరిష్కరించే వ్యక్తి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు పలువురు దాతలను పరిచయం చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న శ్రీ చందుకి ప్రతి సంవత్సరం అయిన పుట్టినరోజు వేడుకుని ఇక్కడ జరుపుకోవడం ఆనవాయితీ సంస్థలోని చిన్నారులంటే మక్కువ ఎక్కువ వారి కోసం ఏం చేయడానికన్నా సిద్ధపడతారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ప్రభుత్వ స్థలాన్ని గత ప్రభుత్వంలో కబ్జాకు గురైనప్పుడు కూడా బహుజనసేన అధ్యక్షులు శ్రీ చందు సంస్థలోని పిల్లల కోసం వృద్ధుల కోసం ఆరు రోజులపాటు కలెక్టర్ ఆఫీస్ దగ్గర నిరసనకు కూర్చుని పిల్లల స్థలం వాళ్లకి పిలిచేందుకు కృషి చేశారు అని సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి గుర్తు చేసుకున్నారు.. కొన్ని అనివార్య కారణాల వలన శ్రీ చందు సమస్త కు రాకపోయినా ఆయన పుట్టినరోజు వేడుకలు ఇలా అల్పాహారం తో పిల్లలు మరియు వృద్ధులు సంతోషపడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..



## కడ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం,

# 809 మంది యువత హాజరు

### 370 మందికి పైగా అభ్యర్థులు తదుపరి ఎంపిక దశకు అర్హత

కుప్పం జూన్22 మనం న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా జరిగింది.కుప్పంను రాష్ట్రానికి ఆదర్శవంతమైన అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో కుప్పం ప్రాంత యువతకు వారి స్వస్థలంలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను నిర్వహించారు.ఈ జాబ్ మేళాలో ఏ బి ఐ ఎస్ ప్రోటీన్, శ్రీజా మిల్క్ కంపెనీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థుల ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ప్రస్తుతం ఈ సంస్థలు కుప్పం ప్రాంతంలో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా వేదికగా నిలిచింది.ఈ జాబ్ మేళాకు మొత్తం 809 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇంటర్వ్యూల అనంతరం 370 మందికి పైగా అభ్యర్థులు తదుపరి ఎంపిక దశ నెక్స్ట్ రౌండ్ కోసం అర్హత సాధించారు. ఇందులో



ఏ బి ఐఎస్ ప్రోటీన్ సంస్థ 300 మందికి పైగా, శ్రీజా మిల్క్ కంపెనీ 50 మంది, ఏస్ ఇంటర్నేషనల్ 10 మంది, ఎస్వీఎఫ్ సోయా 10 మంది అభ్యర్థులను తదుపరి ఎంపిక ప్రక్రియకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.జాబ్ మేళాలో పాల్గొన్న యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా వివిధ ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కుప్పం ప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు లభించడం పట్ల అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు.ఇప్పటికే కుప్పం ప్రాంతంలో పలు పరిశ్రమలు కార్యకలాపాలు ప్రారంభించగా, మరికొన్ని పరిశ్రమలు త్వరలోనే ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మరియు భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కడ కృషి చేస్తోందని మరియు కుప్పం ప్రాంతాన్ని ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న అన్ని సంస్థలకు, అభ్యర్థులకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ అభినందనలు తెలియజేశారు

## తిరుపతి జిల్లాలో 'బాలామృతం ప్లస్' పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



తిరుపతి జూన్ 22,మనం న్యూస్:

తిరుపతి జిల్లాలోని చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. జిల్లా కలెక్టరేట్‌లో 'బాలామృతం ప్లస్' పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు.

టాటా ట్రస్ట్స్ వారి సహకారంతో పనిచేస్తున్న విజయవాహిని ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన పోషకాహార లోపం మరియు మితమైన పోషకాహార లోపం తో బాధపడుతున్న 2,248 మంది చిన్నారులను మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు గుర్తించారు. వీరికి ఈ బాలామృతం ప్లస్‌ను ప్రత్యేకంగా పంపిణీ చేయనున్నారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు మరియు వివరాలు: పోషకాహార పంపిణీ: పోషకాహార లోపాన్ని సమూలంగా తగ్గించే లక్ష్యంతో ప్రతి చిన్నారికి నెలకు 3 కిలోల చొప్పున ఈ ఆహారాన్ని అందించనున్నారు. జిల్లాకు చేరిన నిల్వలు: ఈ పంపిణీ నిమిత్తం జిల్లాకు మొత్తం 7,081 కిలోల బాలామృతం ప్లస్ సరఫరా చేయబడింది.

## శ్రీనిధి రుణ వసూళ్లకు ప్రత్యేక బృందాలు



రామసముద్రమ్ జూన్ 22 మనం న్యూస్ :రామసముద్రం మండలంలో నీ డ్వాక్రా సంఘాలకు శ్రీనిధి ద్వారా మంజూరు చేసిన రుణాల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు శ్రీనిధి ఫైనాన్స్ డీ పీ ఏం సత్యనారాయణ స్వామి తెలిపారు. సోమవారం రామసముద్రమ్ మండలానికి విచ్చేసిన ఆయన కురిజ గ్రామంలో శ్రీనిధి రుణాల మంజూరు,వసూళ్లకు సంబంధించి రికార్డులను పరిశీలించారు.నిబంధనలకు విరుద్ధంగా తొంబై రోజులు దాటిన రుణ బకాయిలను వసూలు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.మండలంలో మొత్తం 1163 డ్వాక్రా గ్రూపులు ఉండగా అందులో 11 గ్రుపులలో శ్రీనిధి రుణాల బకాయిలు ఐదు లక్షల వరకు ఉన్నట్లు అంచనా వేశారు.రుణాలు సకాలంలో చెల్లిస్తే తిరిగి రుణాలు పంపిణీ చేయడానికి ఆస్కారం ఉంటుందనీ,ఆగిపోతే ఇతరులు రుణాలు పొందడానికి అవకాశం ఉండదని ఆయన పేర్కొన్నారు.అందువల్ల రుణాల వసూళ్ళకోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి బ్యాంక్ సిబ్బంది వేణుమాధవ్,వెంకటరమణ,సంతోష్, హేమావతి, ఏ పి ఏం సాంబశివ పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేయడం జగన్ రాజకీయ అస్త్రాలు.



మదనపల్లె, జూన్ 22,మనం న్యూస్.80% పైగా వైసీపీలో ఉన్న హిందూ నాయకులందరూ ఒకటైతే ముఖ్యమంత్రి పదవి లాక్కుంటారనే భయంతో క్రిస్టియన్ నేత జగన్ హిందువులని ఏకంకానివ్వకుండా కులాల పేరుతో విడదీస్తున్నాడు బొత్స అంబటి నాని లేదా పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఇది గమనించి వైయస్ జగన్మోహన్ కుట్ర నీ పటాపంచలు చేయండి వైయస్సార్సీపీలో హిందూ నాయకులు ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్సీపీలో ఉన్న ప్రతి ఒక్క హిందూ నాయకుడు కార్యకర్త డిమాండ్ చేసి సాధించుకోవాలి.రెండు రోజుల క్రితం వైఎస్ఆర్సిపి నేత తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో కాపు వైఎస్ఆర్సిపి నేతలందరూ సమావేశమై పవన్ కళ్యాణ్ పైన కుట్రలు చేసి పవన్ కళ్యాణ్ ని ఒక కులానికి కట్టడి చేయాలని ఆలోచనతో ఆయనపై బురద చల్లేందుకు పవన్ కళ్యాణ్ పై నిందలు వేస్తూ మాట్లాడటం తప్పు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరీక్ష పరిరక్షిస్తున్న మమ్మల్ని పవన్ కళ్యాణ్ విమర్శించడం తప్పు అని అన్నారు రాజ్యాంగాన్ని పరిరక్షించేది లిక్కర్ డాన్ గా పేరు పొందిన బొత్స సత్యనారాయణ ఎన్నో క్రిమినల్ కేసుల్లో ఎంతోమంది ప్రాణాలు హరించిన తోట త్రిమూర్తులు రేషన్ బియ్యాన్ని స్మగ్లింగ్ చేసిన నాని మహిళ లోకం దించుకునేలా చేసిన అంబటి రాంబాబు మీరా రాజ్యాంగాన్ని కాపాడేది మీరు క్రిస్టియన్ నేత వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన చేస్తున్న కుట్రని గుర్తించకుండా గొర్రెలు అవుతున్నారు దయచేసి చూసుకోండి వైఎస్ఆర్సిపి పార్టీలో సుమారు 90% పైగా హిందూ కార్యకర్తలు నాయకులు ఉన్నారు అయినా హిందువులని కులాల పేరుతో విభజించి మీరందరూ ఒక తాటిపై ఉండకుండా మీరు కులాలుగా విడిపి కొట్టుకుంటుంటే జగన్మోహన్ పార్టీ అధినేతగా ముఖ్యమంత్రిగా రాజ్యాధికారం చలాయిస్తున్నారు వైయస్సార్సీపి లో ఉన్న హిందూ నాయకులందరూ ఒకటిగా ఉంటే ఎక్కడ వైఎస్ఆర్సిపి అధినేతగా లేదా ముఖ్యమంత్రి అభ్యర్థిగా హిందువులు ఉండాలని డిమాండ్ చేస్తారని భయంతో క్రిస్టియన్ నేత జగన్మోహన్ రెడ్డి మీలో మీకు కులాల పేరుతో చిచ్చు పెడుతున్నాడు అది గమనించండి గమనించి 90% పైగా వైసీపీలో ఉన్న హిందువులు కచ్చితంగా పార్టీ అధినేతగా మరియు రాబోయే కాలంలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా హిందూ నాయకుడు ఉండే విధంగా మీరందరూ కృషి చేసి సాధించాలి క్రిస్టియన్ నాయకుడు అయినటువంటి జగన్మోహన్ రెడ్డిని పార్టీ అధినేతగా కాబోయే ముఖ్యమంత్రిగా మీరు ఆమోదించకుండా మీలో ఎవరో ఒకరు పార్టీ అధినేతగా ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉండాలని మేము కోరుకుంటున్నామన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ.




● యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు.

2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతుల స్వీకరణ



కుప్పం జూన్22 మనం న్యూస్:కుప్పం మున్సిపాలిటీకి సంబంధించిప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ గారు, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు రాజు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమానికి వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా విని సంబంధిత శాఖలకు పంపించారు.ఈ సందర్భంగా రెవెన్యూ, భూ సర్వే, గృహ నిర్మాణం, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం మరియు ఇతర శాఖలకు సంబంధించిన పలు వినతులు ప్రజల నుంచి అందాయి. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతి, ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న వినతులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.



## 7,938 కిలోల మిశ్రమ బియ్యం ఈ-వేలం

తిరుపతి, 2026 జూన్ 22, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాలకు భక్తులు హుండి ద్వారా సమర్పించిన బియ్యాన్ని 2026, జూలై 07న ఈ-వేలం ద్వారా విక్రయించనున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో 7,938 కిలోల మిశ్రమ బియ్యాన్ని (20 లాట్లు) విక్రయిస్తారు. ఈ వేలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఆక్షన్ ఐడీ నెం. 26120 కింద జరగనుంది.

వేలంలో పాల్గొనదలచిన వారు రూ.50,000 ఈఎండీ చెల్లించాలి. వివరాలకు టిటిడి వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. అలాగే టీటీడీ వేలాల విభాగం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని 0877-2264429 ఫోన్ నంబర్‌లో లేదా ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

## ప్రయివేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కోరిన ఏపీడబ్ల్యూజేఎఫ్




● సానుకూలంగా స్పందించి ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్

తిరుపతి జూన్ 22 మనం న్యూస్:తిరుపతి జిల్లాలోని ప్రయివేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీబీజేఏ) సోమవారం జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ లో మాట్లాడి, ఈ మేరకు ఆదేశాలు పంపాలని తెలిపారు.వెంటనే ఆదేశాలు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ను కలసిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు గాజుల చెంగలరాయలు (గాంధీ - మనం),ఎపిబిజేఎ జిల్లా అధ్యక్షులు దాచేపల్లి కిరణ్,ఎపిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పానేటి చెంగల్రాయులు (ఆంధ్ర మనం), కోశాధికారి కె.శ్రీనివాస్ (ఆంధ్ర మనం) తిరుపతి నియోజకవర్గం ఫెడరేషన్ అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం (ప్రజాశక్తి)జిల్లా జాయింట్ సెక్రటరీ కృష్ణ మూర్తి (ఆంధ్ర మనం),మీడియా కోఆర్డినేటర్ సుధీర్ (ప్రజాశక్తి), సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రావు ఉన్నారు.




## నేతన్న భరోసా పథకాన్ని అమలు చేయండి.

- చేనేత రంగానికి రూ 25 కోట్లు కేటాయించాలి
- ఏపీ చేనేత సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగవర్మ డిమాండ్
- జిల్లా కలెక్టరేట్ ఆవరణలో చేనేత కార్మికులు ధర్నా

చిత్తూరు, జూన్ 22 మనం న్యూస్: చేనేత సహకార సంఘాలకు పెండింగ్ లో ఉన్న రూ 203 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనముక్కల షణ్ముగవర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఏపీ రాష్ట్ర చేనేత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా షణ్ముగవర్మ మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న చేనేత సహకార సంఘాల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గత ఏడాది ఆగస్టు 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం కింద ప్రకటించిన రూ 25 వేలు చొప్పున చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ 25 వేల కోట్లను చేనేత రంగానికి కేటాయించాలని, చేనేతలతో పాటు, ఉప వృత్తి కార్మికులకు సైతం 200 యూనిట్ల విద్యుత్ ఉచిత పథకాన్ని అమలు చేయాలన్నారు. చేనేత సహకార సంఘాల రుణాలను రద్దు చేయాలని, చేనేత సహకార సంఘాలు జిల్లా సహకార బ్యాంకుల నుండి తీసుకున్న ఆర్థిక రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలో రాయితీగా రాష్ట్ర ప్రభుత్వం పావలా వడ్డీ పథకాన్ని పునరుద్ధరించాలని, పొదుపు నిధిని చెల్లించాలని, కేంద్రప్రభుత్వ హ్యాండ్లూమ్ రిజర్వేషన్ చట్టం - 1995 ప్రకారం చేనేతలకు 11 రకాల రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు జరపాలన్నారు. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చట్ట ఉల్లంఘనలను నిరోధించి చేనేతల హక్కులను కాపాడాలన్నారు. చేనేత వస్త్రోత్పత్తికి వినియోగించే ప్రధాన ముడి సరుకు చిలపనూలుకు సంబంధించిన కేంద్రప్రభుత్వ చట్టం హ్యాంకార్న్ నోటిఫికేషన్ ( హెచ్వీపీఎన్ ) ప్రకారం... నూలు విలువలో కనీసం 30 శాతం ప్యాకింగ్ చేయాలన్న నిబంధనలను భారతదేశంలోని ప్రతి నూలుమిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చేనేత వస్త్ర ఉత్పత్తికి వినియోగించే చిలపనూలు, జరీ, పట్టు, రంగులు, రసాయనాలు సబ్సిడీ రేట్లకు సరఫరా చేయాలని, రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న తరహాలో నిల్వ వున్న చేనేత వస్త్రాలను ప్రభుత్వాలు కొనుగోలు చేయాలని కోరారు. చేనేతలకు సైతం రైతులకు అమలు చేస్తున్న రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని, ఆకలి చావులతో, ఆత్మహత్యలతో మరణించిన చేనేత కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, జౌళిశాఖలో అంతర్భాగంగా ఉన్న చేనేతలను విడగొట్టి, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా కేంద్రంలోనూ చేనేతలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, కేంద్రప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని, చేనేత కార్మికులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు కెవి కుప్పయ్యశెట్టి, నీలా పండరి, జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చల్లా బాలాజీ, నాయకులు చల్లా మురగయ్యశెట్టి, చలా లోకనాథంశెట్టి, కందల బాలాజీ, నీలశంకర్, కోటేశ్వరి, యశోద, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ.

నాయుడుపేట జూన్22 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి ,ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో నాయుడుపేట సబ్ డివిజన్ డీఎస్పీ చెంచు బాబు ఆధ్వర్యంలో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా మెగా గంజాయి నిర్ధారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు.నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో నాయుడుపేట పట్టణం మరియు మేనకూరు ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో ఈ మెగా గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 65 మంది యువకులకు బయో-చెక్ కిట్ల ద్వారా గంజాయి నిర్ధారణ పరీక్షలు చేపట్టగా, మేనకూరు ఇండస్ట్రియల్ ప్రాంతంలో నిర్వహించిన పరీక్షల్లో 7 మందికి పాజిటివ్ వచ్చినట్లు గుర్తించారు.పాజిటివ్‌గా గుర్తించిన వారికి తక్షణమే కౌన్సిలింగ్ నిర్వహించి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అలాగే మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనించాలని సూచించారు. అవసరమైన వారికి తదుపరి పర్యవేక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా నాయుడుపేట సబ్ డివిజన్ డీఎస్పీ చెంచు బాబు మాట్లాడుతూ, "గంజాయి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. తొలిసారి తప్పుదారి పట్టిన వారికి అవగాహన కల్పించి కౌన్సిలింగ్ అందిస్తాం. అయితే పునరావృతంగా మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

## సిటీయం ఉన్నత పాఠశాల లో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆన్యూవల్ ఇన్స్పెక్షన్ .




మదనపల్లె, జూన్ 22,మనం న్యూస్.:రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఎస్ కే భాష మదనపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నతిప్పసముద్రం పాటశాలను సందర్శించి క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులు కు పలుసూచనలు చేశారు. తరువాత పాఠశాల క్రీడలకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల వాతావరణం , మైదానం, కోర్టులు, రికార్డులు , క్రీడలలో భాగస్వామ్యం , చాలా బాగున్నాయని ప్రధాన ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజ, నరేష్ బాబు ను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు గిరిధర్ నాయక్, బాలకృష్ణ నాయుడు,రమేష్, శాంతి, భారతి, ప్రమీల, సురేష్ , ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఆధునిక కృతిమ కాలు అమరిక కోసం పేరు నమోదు చేసుకోండి

మదనపల్లె జూన్ 22,మనం న్యూస్:అన్నమయ్య జిల్లా వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి శ్రీ కృష్ణకిషోర్ ఆదేశాల మేరకు ఉచిత ఆధునిక కృతిమ కాలు అవసరమైన ప్రతి దివ్యాంగుడు మరియు దివ్యాంగురాలు తన పేరు నమోదు చేసుకోవడానికి సంప్రదించవలసిన వారి వివరాలు : బి ఎం హుసేన్, డి . రమేష్ , ఫోన్ నంబర్స్ : 8074623993, 9182778324, 9701733292, 08562-295480

# మామిడికాయల సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూన్ 22 మనం న్యూస్:జిల్లాలో మామిడికాయల సేకరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమామిడికాయల సేకరణ కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫీల్డ్ మరియు ర్యాంప్ స్థాయిలలో సిబ్బందిని ఉదయం, మధ్యాహ్నం షిఫ్టుల వారీగా నియమించామని, వారి పనితీరును పర్యవేక్షించేందుకు మండల మరియు జిల్లా స్థాయిలలో ప్రత్యేక సూపర్‌వైజర్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. సేకరణ కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, సరుకు వివరాలు, వాహనాల సమాచారం తదితర అంశాలను నిర్దేశిత విధానాల ప్రకారం నమోదు చేయనున్నట్లు తెలిపారు. రైతులు సేకరణ కేంద్రాలకు తీసుకువచ్చే ప్రతి వాహనం వివరాలను సంబంధిత సిబ్బంది నమోదు చేస్తారని చెప్పారు.ప్రతిరోజూ ఉదయం 7.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు మాత్రమే మామిడికాయల సేకరణ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమయ వ్యవధిలో సేకరణ కేంద్రాలకు చేరుకున్న వాహనాలకు మాత్రమే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు మరియు ఇతర సదుపాయాలు వర్తిస్తాయని తెలిపారు.రాత్రి 8.00 గంటల తరువాత వచ్చిన వాహనాలను ర్యాంప్ ప్రాంగణం నుండి బయటకు పంపబోమని, ఒకవేళ రైతులు స్వచ్ఛందంగా వాహనాలను బయటకు తీసుకెళితే అటువంటి సరుకులకు ప్రభుత్వ సబ్సిడీ వర్తించదని పేర్కొన్నారు. రాత్రి 8.00 గంటల లోపు వచ్చిన వాహనాల వివరాలను సంబంధిత అధికారులు నమోదు చేసి, మరుసటి రోజు ఉదయం అవసరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం వాటిని తరలించేందుకు అనుమతిస్తారని తెలిపారు. రైతులు మామిడికాయలను ఒకేసారి కోయకుండా, మగ్గిన కాయలను దశలవారీగా కోసి ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తే మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని అధికారులు సూచించినట్లు తెలిపారు. ప్రస్తుతం కంపెనీలు కిలోకు సుమారు రూ.6 చొప్పున ధర అందిస్తున్నందున, రైతులు నాణ్యమైన మరియు మగ్గిన కాయలను మాత్రమే సేకరణ కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.జిల్లాలో మామిడికాయల సేకరణ కార్యక్రమం విజయవంతం కావడానికి రైతులు అధికారులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జెడి సతీష్, మార్కెటింగ్ శాఖ ఏడి పరమేశ్వరన్, ఏడి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఖ్యాతి గడించిన వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి కీర్తి!

- వలసా రెడ్డి....విద్యనే ఆస్తిగా తరాలకు పంచిన త్యాగశీలుడంటూ సర్వత్రా హర్షతీ హర్షాలు వ్యక్తం
- రేపు వి.సిద్ధరామి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంబోత్సవానికి ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఆహ్వానితులై రావాలంటూ పిలుపు




చిన్నగొట్టిగల్లు జూన్ 22 మనం న్యూస్: 1984వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువులను అందించాలనే లక్ష్యంతో చిన్నగొట్టిగల్లులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించింది. అక్కడ చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు విద్యావేత్తలుగా రాణించి సమాజ సేవలో పునరంకితమయ్యారు. మారుతున్న నేటి పోటీ ప్రపంచంలో విద్యా రంగం ప్రైవేటు పరంగా కళాశాలలు విద్యార్థులను ప్రత్యేకంగా ఆకర్షితులను చేస్తున్నాయి. చదువుకుందాం అనే రోజు నుంచి చదువునే కొందాం అనే రోజులుగా మారిపోయాయి. దశాబ్దాల కాలంగా ప్రతి ఏడాది ఎంతోమంది పేద విద్యార్థుల జీవిత భవిష్యత్తును మార్చిన చిన్నగొట్టి గల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల రోజు రోజుకు శిథిలమైపోతున్న గదులగోడలు మధ్య విద్యార్థుల భవిష్యత్తు ఉనికిని,ప్రశ్నార్థకం చేసింది. ఒకానొక దశలో విద్యార్థుల సంఖ్య ప్రతి ఏడాది తగ్గుముఖం పట్టడంతో ఆ కళాశాల అధ్యాపకులకు విద్యార్థుల భవిష్యత్ పట్ల ఆందోళన కలిగించింది. ప్రిన్సిపాల్ విశ్వనాథ్ నాయక్, అధ్యాపకురాలు నాగరాణి ల సంయుక్త చొరవతో కళాశాల పూర్వ వైభవానికి దాతల సహాయం కోసం జోడించారు.

**ఖ్యాతి గడించిన వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి కీర్తి..!**

శిథిలమైన కళాశాల చరిత్రకు సరికొత్త అధ్యయనం తో రూపకల్పన చేసేలా వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి సొంత ఖర్చులుతో తన తండ్రి వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి పేరిట ఏకంగా జూనియర్ కళాశాలనే నిర్మించి ప్రభుత్వానికి ధాత్రుత్వంగా ఇచ్చిన వలసారెడ్డి కుటుంబ కీర్తిని ఘన చరిత్రగా చిరకాలం చేశారు. వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి త్యాగనిరతికి, దయా గుణానికి ప్రజలు సర్వత్ర హర్షాతి హర్షాలను వ్యక్తం చేస్తున్నారు.24న వి. సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంకు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖులు 24 బుధవారం జరిగే చిన్నగొట్టిగల్లు వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,ఎంపి దగ్గు మళ్ల ప్రసాద్ రావు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి,పుంగునూరు పరిశీలకులు చల్లా బాబు రెడ్డి,ఆర్ డి వో రామ్ మోహన్ పలువురు వంటి ప్రములు పాల్గొంటున్నారు.పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి కోరారు.

# అవిలాలలో రూ.100 కోట్ల భూముల దందాపై కలెక్టర్‌కు ఎంపీపీ ఫిర్యాదు

- ఎస్సీ, ఎస్టీ భూముల్లో అక్రమ లేఔట్లు.. ప్రభుత్వ కాలువ మాయం.. తప్పుడు రిజిస్ట్రేషన్ల వెనుక ఎవరు?
- మూడు రోజుల్లో చర్యలు లేకపోతే రిలే, నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిక



తిరుపతి రూరల్ జూన్ 22 మనం న్యూస్:తిరుపతి రూరల్ మండలంలోని అవిలాల రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 476/1లో ఎస్సీ, ఎస్టీ మరియు అణగారిన వర్గాలకు కేటాయించిన విలువైన భూములను లక్ష్యంగా చేసుకుని భారీ భూదందా సాగుతోందంటూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సుమారు 100 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ పరిరక్షిత భూమిలో అక్రమ లేఔట్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ కాలువను సైతం ఆక్రమించి ప్లాట్ల విక్రయాలకు తెరలేపారని ఆయన ఆరోపించారు.అసైన్డ్ భూములుగా ఉన్న ఈ భూముల్లో ఎటువంటి చట్టబద్ధ అనుమతులు లేకుండానే లేఔట్లు ఏర్పాటు చేస్తున్నారని, భూమిపై హక్కులు లేని వ్యక్తులు తప్పుడు పత్రాలు, నకిలీ ఆధారాలతో రిజిస్ట్రేషన్లు సృష్టించి చేతులు మారుస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మంత్రి అనగాని సత్యప్రసాద్ల పాత్ర వుందని పలు మీడియా సంస్థలు కథనాలు ప్రసారం చేసినప్పటికీ ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు.ప్రభుత్వానికి చెందిన కాలువను సైతం ఆక్రమించి మట్టితో పూడ్చివేస్తూ సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నారని, భవిష్యత్తులో వరదలు, ప్రజా నష్టం సంభవించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రధాన కేంద్రానికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ భూమి ప్రస్తుతం వంద కోట్ల రూపాయలకు పైగా విలువ చేస్తోందని, అందుకే భూ మాఫియా కన్ను పడిందని ఆరోపించారు.ఈ భూములకు సంబంధించిన అన్ని రిజిస్ట్రేషన్లు, బదిలీలు, అనుమతులపై ప్రత్యేక విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని, చట్టవిరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్లను వెంటనే రద్దు చేయాలని, భూదందాలో పాల్గొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాధవరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ కాలువను ఆక్రమణల నుంచి విముక్తి చేసి అసలు స్వరూపాన్ని పునరుద్ధరించాలని కోరారు. "ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్ల రూపాయల దందాకు పాల్పడుతున్న వారిని కాపాడే ప్రయత్నాలు జరిగితే ప్రజలు సహించరని, మూడు రోజుల్లో చర్యలు ప్రారంభించకపోతే తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతాం" అంటూ ఆయన హెచ్చరించారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, ఉపేంద్ర రెడ్డి అవిలాల మాజీ సర్పంచ్ వెంకటరమణ, దామినేటి కేశవులు, చిన్ని యాదవ్, ఓటేరు రాజా శివశంకర్ రాజు, అశోక్ రెడ్డి, మల్లారపు వాసులతో పాటు మరికొంత మంది నాయకులు వున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత పేర్ని నానికి లేదు.

- ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి.



శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేర్ని నాని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై, అలాగే గతంలో శ్రీకాళహస్తిలో తనపై జరిగిన దాడి ఘటనను ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి ప్రస్తావిస్తూనాని చేసిన వ్యాఖ్యలను కండించారు.సోమవారం శ్రీకాళహస్తి జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ పాలనలో శ్రీకాళహస్తిలో జరిగిన అక్రమాలు, అరాచకాలు, అవినీతి మరియు ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించినందుకే తనపై దాడులు జరిగాయని తెలిపారు. ఆ సమయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తనకు అండగా నిలబడి తిరుపతికి వచ్చి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారని గుర్తుచేశారు.అయితే పవన్ కళ్యాణ్ అండగా నిలబడింది ఒక్క కొట్టే సాయి ప్రసాద్‌కే కాదని, వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటున్న ప్రతి జనసైనికుడికి, ప్రతి బాధితుడికి, ప్రతి సామాన్య పౌరుడికి అండగా నిలిచారని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో విజయవాడలో జరిగిన ఒక సంఘటనను శ్రీకాళహస్తిలో తనపై జరిగిన దాడి ఘటనతో పోలుస్తూ పేర్ని నాని వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ దివాలాకోరుతనానికి, అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి మాట్లాడే ముందు వైసీపీ పాలనలో జరిగిన ఘటనలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని పేర్ని నానికి సూచించారు.కరోనా సమయంలో కనీస రక్షణ కోసం మాస్కులు కావాలని అడిగిన ఒక వైద్యుడిని వేధింపులకు గురిచేసి మానసిక క్షోభకు గురయ్యే పరిస్థితి తీసుకొచ్చి,తన మరణానికి కారణం అప్పటి మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.తన అక్కను వైసీపీకి చెందిన వ్యక్తులు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు అమర్నాథ్ గౌడ్ అనే యువకుడిని అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు మీకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని నిలదీశారు.వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన కారు డ్రైవర్‌ను హత్య చేసి అదే కారులో మృతదేహాన్ని ఇంటి వద్ద వదిలేసిన ఘటన జరిగినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారు పేర్ని నాని? అప్పుడు ఎందుకు మాట్లాడలేకపోయారు? అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు తాము చేసిన తప్పులను అంగీకరించి ప్రజలకు క్షమాపణలు చెప్పి మార్పు దిశగా అడుగులు వేస్తే ప్రజలు క్షమిస్తారని, లేకపోతే ప్రస్తుతం వచ్చిన 11 సీట్లను కూడా భవిష్యత్తులో కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు కుల రాజకీయాలు, విద్వేష రాజకీయాలు, శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్,జయప్రకాష్, మహేష్,గరికిపాటి చంద్ర ,ఈర్ల చిరంజీవి,పర్వతాల హరికృష్ణ,ఢిల్లీ బాబు,హుస్సేన్ ,గణేష్,చంద్రశేఖర్,రఘు,చిరంజీవి,భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి జన్మదిన వేడుక.

బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 22,మనం న్యూస్.తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో వైకాపా మండల పార్టీ అధ్యక్షులు మణి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలోసత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ నూకతోటి రాజేష్ , నాయకులు దయాకర్ రెడ్డి, వేలూరు రాకేష్, సీనియర్ నాయకులు ఉగ్గుముడి గురునాధం, జొన్నల గోపాల్ రెడ్డి, సాయి నాయుడు, రవి రెడ్డి, బాబు రెడ్డి, అజయ్ రెడ్డి, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రయివేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కోరిన ఏపీడబ్ల్యూజేఎఫ్

● సానుకూలంగా స్పందించి ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్

తిరుపతి జూన్ 22 మనం న్యూస్:తిరుపతి జిల్లాలోని ప్రయివేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీబీజేఏ) సోమవారం జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ లో మాట్లాడి, ఈ మేరకు ఆదేశాలు పంపాలని తెలిపారు.వెంటనే ఆదేశాలు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ను కలసిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు గాజుల చెంగలరాయలు (గాంధీ - మనం),ఎపిబిజేఏ జిల్లా అధ్యక్షులు దాచేపల్లి కిరణ్,ఎపిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పానేటి చెంగల్రాయులు (ఆంధ్ర మనం), కోశాధికారి కె.శ్రీనివాస్ (ఆంధ్ర మనం) తిరుపతి నియోజకవర్గం ఫెడరేషన్ అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం (ప్రజాశక్తి)జిల్లా జాయింట్ సెక్రటరీ కృష్ణ మూర్తి (ఆంధ్ర మనం),మీడియా కోఆర్డినేటర్ సుధీర్ (ప్రజాశక్తి), సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రావు ఉన్నారు.

## రైతు సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం--!

● మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

● సీఎం డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు: పెరుమాళ్ల సుబ్బారెడ్డి




పూతలపట్టు జూన్ 22 మనం న్యూస్: రైతు సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వమని జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 ఆర్థిక సహాయం అందించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు పెరుమాళ్ల సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మామిడి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి ఈ కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది మంది మామిడి రైతు కుటుంబాలకు ఊరట లభిస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెరుమాళ్ల సుబ్బారెడ్డి అన్నారు.

## కురబ సంఘం కార్యనిర్వహక సంఘం ఎన్నిక



పీలేరు జూన్ 22 మనం న్యూస్:అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోకురుబల అభివృద్ధి,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కులపెద్దల సలహాలు తీసుకొని అందరి ఆమోదంతో పీలేరు మండలకురుబసంఘం కార్యనిర్వాహక కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యుల వివరాలు.గౌరవ అధ్యక్షుడుకృష్ణమూర్తి అధ్యక్షుడుపి.యర్రయ్యఉపాధ్యక్షులు ప్రసాద్,సురేంద్రవెంకటయ్య.ప్రధాన కార్యదర్శి బాల కృష్ణ .కార్యదర్శులు జనార్ధన వెంకట్రమణ.కోశాధికారి టి. వెంకట్రమణకార్యవర్గ సభ్యులు రమణసురేంద్ర వెంకట్రమణ శ్రీరాములు రామదాసు చిట్టిబాబు వీరప్ప పి. చిట్టిబాబు జి. శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్రికరణ శుద్ధిగా పనిచేస్తూ కురుబ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

## శివయ్యకుసూర్య కిరణాలు తాకిన వేళ.



పీలేరు జూన్ 22 మనం న్యూస్: జాండ్రపేటలోని స్వయంభుగావెలిసిన శ్రీ మల్లేశ్వర స్వామిని సోమవారం ప్రీతికరమైన రోజునిజశ్రేష్టమాసంశుక్లాష్టమి ప్రత్యేకంగా సూర్యకిరణాలు గర్భగుడిలోని శ్రీ మల్లేశ్వర స్వామిని అలంకరించినట్లు శక్తివంతంగా వెలుగుతూ భక్తులకుదర్శనభాగ్యం కలిగిందని ఆలయ అర్చకులు రాజశేఖర్ స్వామి తెలిపారు. ఈ అద్భుత సూర్యకిరణాలు స్వామివారికి తాకినట్లు తెలుసుకున్న భక్తాదులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి ఈ మహాద్భుత అవకాశాన్ని కనులారా వీక్షించి ప్రత్యేక పూజలు చేశారు.

## మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో రోల్ పెంచండి: ఎంఇఓ బాబ్జి



పాకాల, జూన్ 22,మనం న్యూస్ :మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో రోల్ పెంచాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు.సోమవారం ఆయన మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు కావున పాఠశాల రోలు 60 మంది కన్నా ఎక్కువ ఉండాలని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే టట్లు చూడాలని కోరారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మెనూ ను ప్రతి పాఠశాలలో డిస్ప్లే చేయాలని కోరారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావలసిన మౌలిక వసతులు అప్లోడ్ చేయాలని కోరారు.పాఠశాలల్లో అందరూ విద్యార్థులకు విద్యార్థి కిట్ అందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పి.లు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించవద్దు!




● డి .ఏ.ఓ. మురళి

పూతలపట్టు జూన్ 22 మనం న్యూస్:రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం వలన పంటలు దిగబడి తగ్గిపోయి నష్టపోయే ప్రమాదం ఉందని డి, ఏ ,ఓ, మురళి పేర్కొన్నారు. సోమవారంపూతలపట్టు మండలం బందార్లపల్లి గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి డి ,ఏ ,ఓ, మురళి ముఖ్య అతిథిగా హాజరై రైతులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్ల గురించి వివరించారు. అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు. రైతులు అధికంగా రసాయన ఎరువులను వినియోగించడం వల్ల కలిగే నష్టాలను వివరించి, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని అవగాహన కల్పించారు.అలాగే ఏపీ ,ఏ,ఐ, ఎం,ఎస్, ద్వారా యూరియా పంపిణీ విధానాన్ని రైతులకు వివరించి, యూరియా పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను తెలియజేశారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల వ్యవసాయ అధికారి జి. మధురవాణి, ఏ, ఏ ,ఓ, ప్రసన్నకుమార్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు డి. ఉమా, గ్రామ ఉద్యానవన సహాయకురాలు జాహ్నవి, టీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఎల్ నినోను తట్టుకునే ఉపాయాలు రైతులకు తెలియజేయాలి

● జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరుజూన్22మనం న్యూస్: ఎల్ నినోను తట్టుకునే ఉపాయాలు రైతులకు తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న! మీకోసం అనే బ్రోచర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు, ఈ కార్యక్రమంలోజిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ. మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ పుల్లయ్య, ఆర్డిఓ, శ్రీనివాసులు నాయుడు, కుప్పం ఆర్డీవో విజయలక్ష్మి, డిపియం మధుసూదన్, వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వాతావరణ విభాగం కొద్దిరోజుల క్రితంఎల్ నినోను అధికారికంగా ప్రకటించింది. ఎల్ నినో అనేది సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితి. దీని ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రంలో వర్షపాతం సాధారణం కన్నా తగ్గే అవకాశం ఉంది. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయ దిగుబడులపై పశుసంవర్ధక రంగంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

## చెంబకూరు గురుప్రసాద్ పేరుమీద గొప్ప క్రికెట్ టోర్నమెంట్

● గురుప్రసాద్ మెమోరియల్ టోర్నమెంట్



రామసముద్రం, జూన్ 22 మనం న్యూస్ : గురు ప్రసాద్ గుర్తుగా గురు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ చెంబకూరు గ్రామంలో గొప్పగా నిర్వహించాలని గురు ప్రసాద్ స్నేహితులు గురు మెమోరియల్ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు . ఈ టోర్నమెంట్ బాంగంగా మొదటి బహుమతి 30000, రెండో బహుమతి 20000, మూడో బహుమతి 10000, నాలుగో బహుమతి 5000, గా ప్రకటించడం జరిగింది. ఈ టోర్నమెంటుకు ఎవరైనా పాల్గొనచ్చని ఏ రాష్ట్రాల ఆయన పాల్గొనడానికి అవకాశం ఉన్నదని టోర్నమెంట్ ఉచిత ఎంట్రీ తో క్రికెట్ ఆడి ప్రైజ్ మనీ గెల్చుకోవాల్సిందిగా గురు ప్రసాద్ స్నేహితుడు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ 26 తేదీన శుక్రవారం ప్రారంభం కానున్నదని, ఆదివారం ఫైనల్ మ్యాచ్ ఉంటున్నదని తెలియచేసారు.ప్రతిరోజు ఆటగాళ్ళకు, ప్రేక్షకులకు భోజన సౌకర్యం కూడా కలిగిస్తూ నిర్వాహకులు తెలియ చేసారు.

## ఓటర్ల జాబితా సవరణను వేగవంతంగా నిర్వహించండి

● తహశీల్దార్ మధుసూదన్ రావు.

● పీ జి ఆర్ ఎస్ లో సమస్యలపై 8 వినతులు

● స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పరిశీలన.



రామచంద్రపురం:ఓటర్ల జాబితా సవరణలో భాగంగా( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ) కార్యక్రమాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్లు వేగవంతంగా నిర్వహించాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. సోమవారం మండలంలోని సురావారిపల్లెలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లు సర్ సర్వేపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసి ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. స్పెషల్ ఇంటెన్షవ్ రివిజన్ (SIR... 2026) నిర్వహణలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎన్నికల సంఘం ఇచ్చిన నియమ నిబంధనలు పాటిస్తూ పారదర్శక ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు.18 సంవత్సరాల వయసు నిండిన కొత్తవారికి ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 8 సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారని ఆయన తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పులిరాం సింగ్, ఎంఈఓ లు వి మార్కండేయ నాయుడు, జయ వేలు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి గిరి, ఎత్తి రాజులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మనీల, రేవతి, ఏపీవో సుజాత, ఏటీఎం గురుమూర్తి వీఆర్వోలు పాల్గొన్నారు.



## యాజమాన్యం పద్ధతి ద్వారా రైతులకు లాభం

సోమల జూన్ 22 ఆంధ్ర మనం:యాజమాన్య పద్ధతి ద్వారా పంట సాగు చేస్తే రైతులు అధిక లాభం సాధించవచ్చని సోమల వ్యవసాయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. సోమల మండలం నెల్లిమంద గ్రామంలో పంట పొలాల సంరక్షణపై కె వి కే కలికిరి వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ దేవకి ప్రధాన శాస్త్రవేత్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి వేరుశనగ టమాట మరియు ఇతర పంటలు పంటలలో రసాయనిక ఎరువులు తగ్గించి జీవన ఎరువులైన రైజోబియం పిఎస్బి టిఎస్బి పశువుల పేడ కలిపి డ్రిప్ ద్వారా నేలకు పంపినచో అందులోని పోషకాల్ని మొక్కలకు అందిస్తుందని తెలిపారు. పంటల్లో వేరు కుళ్లు బూడిద తెగులు నివారణకై ట్రైకోడెర్మా వేప పిండి ఉపయోగించి నివారణ చేసుకోవాలని తెలిపారు. అలాగే జిగురు అట్టలు లింగ ఆకర్షక బుట్టలు వేప నూనె వాడి మొదటి దశలోనే పురుగుల్ని నివారించవచ్చని పేర్కొన్నారు. సోమల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైతులు వర్షం పడిన తర్వాత బీడు భూముల్లో పీఎండీఎస్ కిట్టు విత్తనాలు వేసి నేలలు పోషకాలు పెంచుకోవచ్చును సూచించారు. అలాగే దానిని పశుగ్రాసం కూడా వాడవచ్చని తెలిపారు. పంట వేసే ముందు జనుము జీలుగా వేయాలని పేర్కొన్నారు. రైతులు ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువుల నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం తమ్మి నాయన పల్లి రైతు వరాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వారు అనుభవాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నెలిమంద విఏఏ లలిత కుమారి ఏపీ సి ఎల్ ఎఫ్ స్టాఫ్ తమ్మనపల్లి నెల్లిమంద పంచాయతీ రైతులు పాల్గొన్నారు.

## మొగిలి ఆలయంలో సర్ప దోష నివారణ ప్రజలు

బంగారుపాళ్యం జూన్ 22 మనం న్యూస్ శ్రీశ్రీ ముగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7.గంటల 30 నిమిషాల నుండి 9 గంటల వరకు సర్ప దోష నివారణ పూజలు నిర్వహించినట్లు ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్ నాయన వారు కార్యనిర్వహణ అధికారి మునిరాజు వారి ఆధ్వర్యంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయప్పకరు ఆలయ అర్చకులు గంగాధరం గురుకులు. రెడ్డప్ప గురుకుల. అష్టైశ్వర్య గురుకులు. కామేశ్వర గురువులు. ఆలయాల శుభ్రపరిచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సాంప్రదాయ ప్రకారం సర్ప దోష నివారణ పూజలతో పాటు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఆలయానికి మండలంలోని బంగారుపాళ్యం. మొగిలి. మొగిలి వారి పల్లి. తగ్గు వారి పల్లి. ఇందిరమ్మ కాలనీ. కేజీ సత్రం. బండ్ల దొడ్డి. వేపనపల్లి. కీర మంద. నల్లంగాడు. నల్లగాంపల్లి. సంక్రాంతి పల్లి. గుండ్ల కటమించి. సంక్రాంతి పల్లి. జిల్లాలో చిత్తూరు. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా అన్నమయ్య జిల్లా. తిరుపతి జిల్లా. రాష్ట్రముగాని రాష్ట్రం కర్ణాటక. తమిళనాడు. తదితరు ప్రాంతాల నుండి మొగిలి ఆలయానికి సోమవారం కావడంతో మహిళా భక్తులు సర్పదోష నివారణ ప్రజలకు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయాక్షకులు తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తరలివచ్చిన భక్తులకు ఆలయ శరవణ. సిబ్బంది మధు. బాలాజీఅన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కుప్పం బాదూరులో స్కూల్ రీడినెస్ మేళా

● తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి



రామచంద్రాపురం తల్లిదండ్రులు తమ కుటుంబంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి కోరారు. మండలంలోని రాయలచెరువు సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ రేవతి ఆధ్వర్యంలో కుప్పం బాదూరు అంగన్వాడీ కేంద్రంలో స్కూల్ రెడీనెస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగనవాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు పిల్లలు అన్ని విధాల తీర్చిదిద్దాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులు ఆనందంతో ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి పాఠశాల తరగతి గదిలోకి అడుగుపెట్టేటట్లు చైతన్యం చేయటమే స్కూల్ రెడీనెస్ నెల ఆవశ్యకతని ఆమె పేర్కొన్నారు. చిన్న పిల్లలకు పాటల పాటల ద్వారా విద్యా బోధన చేయటం అవసరమని తెలిపారు. పిల్లలకు నీతి కథలు సమయస్ఫూర్తితో వినిపించాలన్నారు. స్కూల్ రెడినెస్ మేళా ద్వారా పిల్లల శారీరక, మానసిక, భాష, సామాజిక, భావోద్వేగాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆధునిక విద్యా విధానంతో పిల్లల్లో సృజనాత్మకత చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సురేష్ కృష్ణ, పి లతా ఏ. మాధవి ఎం. సుమతి, డి.సుజాత మాలతి, శాంతి. తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఇంటెలిజెన్స్ ఐజి



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజి రామకృష్ణ సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద సూపరింటెండెంట్ ముని చెంగల్రాయులు, ఏవిఎస్వో రాధాకృష్ణ, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.



శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వరుని సోమవారం పలు వురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో టీమ్ ఇండియాకోచ్ రాఘవన్,ట్రైనింగ్ అసిస్టెంట్ రాఘవేంద్ర డీవీజీ (రఘు) , టీమ్ ఇండియా ఫిజియోథెరపిస్ట్ యోగేష్ పర్మార్,ఐ ఏ ఎస్ అధికారి అపూర్వ బసులు ఉన్నారు.ముందుగా వారికి ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఓ రవి గారు, ఎం. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియాపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆర్డిఓ కి సిపిఐ వినతి.

శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్. తొట్టంబేడు మండలంలో పట్టపోగలే యదేచ్చగా, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సోమవారం స్థానిక ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డి కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగాసిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ స్వర్ణ ముఖి నదిలో ఇసుక ఎత్తివేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఉందన్నారు. ఇంత ఇసుక దోపిడీ జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు గానీ, పోలీస్ అధికారులు గానీ ఇసకాసురుల పై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆర్డీవో గారు స్పందించి ఇసుక మాఫియాను అరికట్టి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మునిచెందు, హరికృష్ణ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యానాది సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య.



శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్: ఏపీ యానాది సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం లో గాయపడ్డాడు. రోడ్డు మార్గంలో వెళ్తుండగా గుర్తుతెలియని కారు ఢీకొట్టి పరారైన ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన కోటయ్య ని వెంటనే స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆసుపత్రికి చేరుకుని కోటయ్యని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలోని అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఒక ప్రజా నాయకుడిపై జరిగిన ఈ హిట్ అండ్ రన్ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి, సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీ మృత్యుంజయ స్వామి వారికి విశేషపూజలు



శ్రీకాళహస్తి, జూన్ 22,మనం న్యూస్:శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ మృత్యుంజయ స్వామి వారికి సోమవారం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ మృత్యుంజయ స్వామి వారికి ఆలయ అర్చకులచే ప్రత్యేక అభిషేకములు, సుందర అలంకారం, హారతులు, ధూప దీప నైవేద్యములు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం స్వామివారి ఆశీర్వచనాలతో భక్తులకు తీర్థప్రసాదములు పంపిణీ చేశారు.

## పుదీపట్లవైష్ణవి దేవి ఆలయంలో 25న చండీ హోమం

చౌడేపల్లి జూన్ 22 మనం: ఈనెల 25న పుదీపట్ల వైష్ణవి దేవి ఆలయంలో చండీ హోమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు వినోద్ కుమార్ రెడ్డి ప్రధాన చిత్రాలు శ్రావణి లు తెలియజేశారు 25న ఆలయంలో నిజ జేష్ఠ శుద్ధ ఏకాదశిన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు వేదపండితులతో సామూహిక చండీ హోమం కలశపూజ గోపూజ సుమంగళీ పూజ కన్య పూజ పూర్ణాహుతి అనంతరం అమ్మవారికి పంచామృత అభిషేకం మహా మంగళహారతి జరుగునని అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వివరించారు

## పంటలసాగుపై రైతులకు అవగాహన

- పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివ కుమార్. వ్యవసాయ అధికారీ మోహన్.



చౌడేపల్లి జూన్ 22 మనం:మండల కేంద్రమైన చౌడేపల్లిలోని రైతు సేవా కేంద్రం (రైతన్న మీకోసం) లో సోమవారం రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లీలా మాధవి మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివ కుమార్ లు సంయుక్తంగా పాల్గొని రైతులకు ప్రస్తుత సీజన్‌కు సంబంధించిన సాగు పద్ధతులపై కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు సాంప్రదాయ సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా భూగర్భ జలాలు, సాగునీటిని పొదుపుగా వాడుకోవడంలో భాగంగా బోరుబావుల కింద వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, పంటల వైవిధ్యీకరణ వైపు మొగ్గు చూపాలని, ప్రత్యామ్నాయ తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు.

**ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ ద్వారా పారదర్శక సేవలు**

వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ యొక్క ఉపయోగాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ఈ యాప్ ద్వారానే యూరియా, డీఏపీ వంటి ఎరువుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా జరుగుతుందని, రైతులందరూ ఈ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

### పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను

## నిర్దేశించిన సమయంలో గా పరిష్కారం చూపాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 238 వినతులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూన్ 22 మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలోలో వచ్చే అర్జీలను అత్యంత నాణ్యతతో నిర్దేశించిన సమయంలో గా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. రాజేంద్రన్ , కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో, అసిస్టెంట్ కలెక్టర్ బి. వెంకటేష్, డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ పుల్లయ్య, డి పి ఎం మధుసూదన్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, కుప్పం ఆర్ డి.ఓ విజయలక్ష్మి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు మొత్తం 238 వినతులు నమోదయ్యాయి. వాటిలో అత్యధికంగా 189 వినతులు రెవెన్యూ మరియు సర్వే శాఖకు సంబంధించినవే కావడం విశేషం. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి వినతిని నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా వినతులపై స్పందన వేగవంతమైతేనే ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కోన్నారు.

**భూ, సర్వే సమస్యలపై ప్రత్యేక దృష్టి:**

భూ వివాదాలు, సర్వే సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రజలు ఎక్కువగా ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అధికారులు పీజీఆర్ఎస్ పోర్టల్‌ను నిరంతరం పరిశీలిస్తూ పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీదారునితో నేరుగా మాట్లాడిన తరువాతే ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, మాట్లాడిన తేదీ, సమయం వివరాలను తప్పనిసరిగా నివేదికల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల్లో 1100 సేవలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు , ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## (పీజీఆర్ఎస్)కువచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 409 అర్జీలు: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి, జూన్ 22, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టీ పరిష్కార దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్ భరత్ నాయక్ రోస్మండ్ తో కలిసి అర్జీ దారుల నుంచి అర్జీలను స్వీకరించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిష్కారం కోసం వచ్చిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

**శాఖల వారీగా అందిన అర్జీలు వివరాలు**

రెవెన్యూ -208, SERP -12, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -10, పోలీస్ శాఖ -12, పంచాయతీ రాజ్ -30, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ -5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -11, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్-23, గ్రామీణ అభివృద్ధి-2, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు-2, విద్యుత్ శాఖ-2 ఆర్టీసీ-3, పౌరసరఫరాల -5, తుడా -3, ఆరోగ్యం-3, విద్యాశాఖ -16, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల -23, నీటి పారుదల - 3, ఎల్డీఎం-1, ఇంటర్మీడియట్-4, కుటుంబ సంక్షేమ శాఖ -2, వ్యవసాయం-3, గనులు భూగర్భ శాఖ-1, గిరిజన సంక్షేమ శాఖ-2, వికలాంగుల సంక్షేమ శాఖ-1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, సమగ్ర శిక్ష -4, మహిళా శిశు సంక్షేమ శాఖ-2, టీటీడీ-1, రుయా హాస్పిటల్-1, జాతీయ రహదారులు -2, ఆర్డబ్ల్యూ ఎస్ -1, సాంఘిక సంక్షేమ శాఖ -3, బీసీ సంక్షేమ శాఖ -2, హౌసింగ్ -1, దేవాలయ శాఖ-1, మహాత్మా జ్యోతిబా పూలే - 3 మొత్తం 409 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా పరిష్కారం చూపాలి అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కన్నులపండువగా

## శ్రీ గోవిందరాజస్వామివారికి పుష్పయాగ మహోత్సవం

- వైభవంగా నిర్వహణ – భక్తి పారవశ్యంలో తేలిన ఆలయ ప్రాంగణం



తిరుపతి(టిటిడి), జూన్ 22,మనం న్యూస్:తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో సోమవారం నిర్వహించిన పుష్పయాగ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. సుగంధభరిత పుష్పాలతో అలంకరించిన ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సౌరభాలను వెదజల్లగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, చందనంతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు సమర్పించారు.అనంతరం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. గత బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాల్లో తెలిసీ తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పుష్పయాగాన్ని నిర్వహించడం ఆలయ సంప్రదాయం.ఈ సందర్భంగా తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు తదితర 12 రకాల పుష్పాలు, తులసి, మరువం, దమనము, బిల్వం, పన్నీరాకు తదితర 6 రకాల పవిత్ర పత్రాలతో కలిపి మొత్తం మూడు టన్నుల పుష్పాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాతలు ఈ పుష్పాలను విరాళంగా అందించారు.

సాయంత్రం స్వామివారు, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులకు దివ్యమంగళ దర్శనం ప్రసాదించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎస్. శ్రీనివాసులు, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్స్పెక్టర్ రంజిత్, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

## ఎంపి మిథున్ రెడ్డి ని కలిసిన మండల వైసీపీ నాయకులు



రామసముద్రం జూన్ 22 మనం న్యూస్ :రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి.వి. మిథున్ రెడ్డిని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మదనపల్లి వైసీపీ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులను ఓటర్ జాబిత కార్యక్రమం, పార్టీ కార్యకలాపాలు, కార్యకర్తల పరిస్థితుల గురించి మిథున్ రెడ్డి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు.అనంతరం మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలను మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎంపి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో మండల పర్యటనకు వస్తానని వైసీపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సర్ అహమద్,మండల వైసీపీ పార్టీ అబ్జర్వర్ శ్రీనివాసులు రెడ్డి,మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జయరామిరెడ్డి, భాస్కర్ గౌడ్,జిల్లా బిసి నాయకులు తిమ్మయ్య,తిమ్మారెడ్డి నందకిశోర్ రెడ్డి,బుడ్డారెడ్డి, రాధారెడ్డి,యూత్ వింగ్ అధ్యక్షులు బాలాజీ,కృష్ణప్ప, నారాయణ స్వామి, భాస్కర్,శివ అంబరీష్,శ్రీనివాసులు రెడ్డి రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### వైయస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై

## దుష్ప్రచారం మానుకోవాలి

- ఎం మహేష్వ్ రో,జనసేనపార్టీ



బంగారుపాలెం జూన్ 22 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ట్విట్టర్ వేదికగా ఉమ్మడి కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారం అందరికీ తెలిసిందే. దీన్ని చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు ఎం.మహేష్ స్వేరో తీవ్రంగా ఖండిస్తూ ఈ విషయంపై స్పందించారు. 2024 నుండి ఆంధ్రప్రదేశ్ లో పునరుద్ధరించబడిన చట్టబద్ధమైన పాలన,గత అరాచకాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం చేస్తున్నాయని,గత ఐదేళ్ల అరాచక పాలనను కప్పిపుచ్చుకోవడానికి,తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిపక్షం (వైఎస్సార్సీపీ) చేస్తున్న నిరాధారమైన ఆరోపణలే అని, రాష్ట్రంలో ఇప్పుడు భయం లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతోందని తెలిపారు. నేరస్థుల్లో ఉన్న భయాన్ని,సామాన్య ప్రజలకు ఆపాదించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం హాస్యాస్పదం. గత ప్రభుత్వంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనంచేసి, చట్టాలను ఉల్లంఘించి,ప్రజల హక్కులను కాలరాసిన వారిని చట్టపరంగా శిక్షించి,బాధితులకు న్యాయం చేయడానికి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్. పూనుకున్నారని,బాధాకరమైన ఘటనలపై శవరాజకీయాలు తగవని హితవు పలికారు.గాదె సాయికృష్ణ, క్రాంతి కుమార్, ఇతర బాధితుల మరణాలు అత్యంత బాధాకరం. ఈ ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి,నిష్పాక్షిక విచారణ జరుపుతోంది. ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే,వారు పోలీసులైనా సరే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సాక్షాత్తు ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు పత్రిక ముఖంగా తెలియజేసిన ప్రతిపక్ష పార్టీ అనవసర రాద్ధాంతం చేయడం వారి దిగజారుడుతనానికి రుజువని తెలిపారు. ఇలాంటి సున్నితమైన మరణాలను శవరాజకీయాల కోసం వాడుకోవడం,వ్యవస్థలపై బురద జల్లడం వైఎస్సార్సీపీకే చెల్లింది. జగన్.గత ఐదేళ్ల చీకటి రోజులను ప్రజలు మర్చిపోలేదు:గత ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను సొంత సైన్యంలా వాడుకుని,ప్రతిపక్ష నాయకులపై, సోషల్ మీడియా యాక్టివిస్టులపై, జర్నలిస్టులపై ఎన్ని అక్రమ కేసులు బనాయించారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. దళిత యువకులకు శిరోముండనాలు చేసిన,దళిత డాక్టర్ సుధాకర్ లాంటి వారిని రోడ్డుపై ఈడ్చుకెళ్లిన చరిత్ర ఎవరిది? ఇవన్నీ మర్చిపోయి ఇప్పుడు పోలీసుల గురించి,రాజ్యాంగం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా పనిచేస్తున్నారు. తప్పు చేసిన వారు తమ పార్టీ వారైనా సరే వదిలిపెట్టవద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. చట్టం ముందు అందరూ సమానులే అనే విధానం అమలవుతోంది. ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,హోంమంత్రి,డీజీపీల నేతృత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మళ్లీ గాడిన పడ్డాయి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం నడుస్తోంది, ఏ ఒక్క వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని కాదు. నేరస్తులు భయపడటం, సామాన్యులు స్వేచ్ఛగా బతకడమే అసలైన ప్రజాస్వామ్యమని చట్టాన్ని ఉల్లంఘించిన వారు శిక్షించబడినప్పుడే సమాజంలో ధర్మం నిలబడుతుందని తెలిపారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య పరిరక్షణకై కట్టుబడి ఉంటుందని,అసాంఘిక శక్తులను, సంఘ విద్రోహ శక్తులను ఉపేక్షించేది లేదని ఇప్పటికైనా ప్రభుత్వంపై అనవసర దుష్ప్రచారం,చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఇలా ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.